నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
1
సోమవారం 13 ఫిబ్రవరి 2023

కురుమ యువ చైతన్య సమితి క్యాలెండర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-దోమకొండ

మండలంలోని సంగమేశ్వర్ గ్రామంలో కురుమ యువ చైతన్య సమితి క్యాలెండర్లను జడ్పీటీసీ తీర్మాల్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మధుసుధన్‌రావు మాట్లాడుతూ.. గొల్ల కురుమ సంఘాల అభి వృద్ధి కోసం ఉచితంగా గొర్రెలను పంపిణీ చేస్తున్నారని, కేసీఆర్ హామీ రెండో విడతలో భాగంగా గొర్రెలను మరో రెండు నెలల్లో పంపిణీ చేస్తారని వారు తెలిపారు. ఎవరైతే డీడీ కట్టుకున్న వారు ఉంటారో వారికి తప్పనిసరిగా గొర్లను పంపిణీ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, వైస్ ఎంపీపీ పుట్ట బాపురెడ్డి, సంగమేశ్వర్ సర్పంచ్ నరేష్, కురుమ సంఘం అధ్యక్షులు కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కార్యదర్శి బుయ్య శ్రీకాంత్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చెట్టుకూరి రజినీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి సంజీవ్, జిల్లా కోఆర్డినేటర్ అంబాల సాయి, నిఖిల్, జిల్లా కార్యదర్శి పుల్ల గంగాధర్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన రాములు రత్నాబాయి కూతురు మనీషా వివాహానికి స్థానిక సర్పంచ్ వికార్‌పాషా రూ.5,100 నగదును అందజేశారు. గ్రామంలో నిరుపేదలు ఎవరైనా వివాహాలు చేసుకుంటే వారికి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కుర్మే సాయిలు, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ మహేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు పిట్ల భూమేష్, సురేష్, నరేష్, లక్ష్మణ్, డిచ్‌పల్లి సాయిలు, గంగారం తదితరులు పాల్గొన్నారు.

ధర లేని ధనియాల పంట

- కొనుగోలు కేంద్రాలు లేక ఇబ్బంది పడుతున్న ధనియాల రైతులు
- తక్కువ ధరకే కొంటున్న దళారులు
- పెట్టుబడి ఎక్కువ, దిగుబడి తక్కువ



ధనియాలు నూర్పిడి చేస్తున్న దృశ్యం



చేతికొచ్చిన ధనియాల పంట

నవతెలంగాణ-జుక్కల్

ధనియాల పంటకు ధర లేకపోవడంతో రైతులు భారీగా నష్టపోతున్నారు. మద్దతు ధర లేకపోవడంతో పాటు.. మార్కెట్ సౌకర్యం లేక దళారులే దిక్కయ్యారు. ఇదే అదునుగా వారు ధరను తెగ్గోస్తున్నారు.

మండలంలో సుమారుగా ఐదు వందల ఎకరాలలో ధనియాల పంటను రైతులు సాగుచేశారు. అష్టకష్టాలు పడి ఎకరాకు సుమారు రూ.25వేలు ఖర్చు చేసినప్పటికీ అనుకున్న స్థాయిలో దిగుబడి రాలేదు. పంట మార్పిడిలో భాగంగా రైతులు ధనియాల పంట వైపు మొగ్గుచూపారు. గతేడాది ధర రూ.10వేల పైమాటే ఉంటే.. ప్రస్తుతం పంట చేతికి వచ్చే సరికి అమాంతరంగా ధర తగ్గించేశారు దళారులు. పంటకు మద్దతు ధర లేక, మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. మహారాష్ట్రలోని కొంతమంది అడతి దుకాణాల వారికి అమ్మేస్తున్నారు.

విత్తనాల ఖర్చు..

పంట వేయాలంటే విత్తనం అవసరం. ధనియా విత్తనాలు రూ.12వేలు పెట్టి తెచ్చి విత్తుకున్నారు. ఎరువు, భూమిని బాగు చేసి విత్తుకునేందుకు అనుకూలంగా మార్చు కునేందుకు, రసాయన మందులు, కలుపుతీసేందుకు కూలీలు, కోతకోయడం యంత్రం ఖర్చులు అన్నీ కలిపి సుమారుగా ఇరువై ఐదువేల పెట్టుబడి పెట్టారు రైతులు.

దిగుబడి తక్కువ..

ఎకరాకు సుమారుగా పది క్వింటాళ్ల దిగుబడి రావాలి. చలికాలం ఉండటం, పంట పూత దశలో పడే పొగ మంచుకు ఫంగస్ చేరి పంటకు నష్టం జరగడంతో దిగుబడి తగ్గింది. ముందస్తుగానే వ్యవసాయాధికారులను సంప్రదించి రసాయన మందులు పిచికారీ చేస్తే తెలుపు ఫంగస్ రాకుండా అదుపు చేసుకునేందుకు విలుండేది.

కొనుగోలు కేంద్రం ఊసే లేదు..

గత కొన్నేండ్లుగా మద్దతు ధర కోనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం లేదు. వరికి తప్పా ఇతర చిరుధాన్యాలైన సజ్జ, రాగులు, ధనియాలు, సోయా, కందులు, పెసర, మినుము, మిర్చి, శనగలు, పల్లీల పంటలకు మద్దతు ధర కోనుగోలు కేంద్రాలు లేక రైతులు దళారులు చెప్పిన ధరకే అమ్మకాలు చేయడంతో రైతు నష్టపోతున్నారు.

మహరాష్ట్రలోనే కోనుగోలు దారులు..

తెలంగాణలో ధనియాల పంట మార్కెట్ సౌకర్యం లేకపోవడం వలన మహారాష్ట్రలోని ఉద్గిర్, దెగ్లూర్, పునా, వంటి పట్టణాలకు తీసుకెళ్లి అమ్మకాలు చేపడుతున్నారు. ప్రస్తుతం ధర ఏడు వేల నుంచి ఎనిమిది వేల చెల్లిస్తున్నారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



ఎనిమిది ఎకరాల్లో ధనియా పంట సాగు చేస్తు న్నాను. పంట కొంత లేట్‌గా విత్తడం వలన ఫంగస్ వ్యాధి సోకలేదు. ముందస్తుగానే రసాయన ఎరువుల పిచికారీ చేయడం వలన తెల్ల ఫంగస్ నుంచి కాపాడుకోగలిగాను. ఎకరాకు 8క్వింటాళ్లపైనే రావొచ్చని అనుకుంటున్నాను. ధరలేకనే కొంత ఇబ్బంది ఉంది. మద్దతు ధర ఇచ్చి, కోనుగోలు కేంద్రం ప్రభుత్వం ఏర్పాటు చేయాలి.

- సుధాకర్, రైతు, పెద్దగుల్లా

మద్దతు ధర చెల్లించాలి



నాలుగున్నర ఎకరాల్లో ధనియాల పంట వేశాను. కోతకోసి యంత్రం ద్వారా గింజ వేరు చేశాము. దిగుబడి సుమారుగా ఎకరాకు ఐదారు క్వింటాళ్లు వస్తుందని భావిస్తున్నాం. ధర లేక ఇబ్బంది పడుతున్నాం. భారీగా పెట్టుబడి పెట్టినం. మద్దతు ధర చెల్లిస్తే బాగుంటుంది.

- సురేష్, రైతు, పడంపల్లి

సాగునీరందక ఎండిపోతున్న వరి

- చివరి ఆయకట్టు వరకూ సాగునీటిని అందించాలి

నవతెలంగాణ-రెంజల్

వరి పంటకు సాగునీరు అందడం లేదు. దీంతో పంట ఎండు ముఖం పట్టడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలీసాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా విడతల వారీగా అందిస్తున్న సాగునీరు చివరి ఆయకట్టు వరకు రాకపోవడంతో పండించిన పంటలు ఎండు ముఖం పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో యాసంగి సీజన్‌లో సుమారు 14వేల ఎకరాలలో వరి పంటను పండించారు. చివరి ఆయకట్టులో సుమారు 4500 ఎకరాలలో వరి పంట సాగుచేశారు. బోరు బావుల కింద పోను మరో రెండు వేల ఎకరాల వరి పంట కేవలం అలీసాగర్ ఎత్తిపోతల పథకం ద్వారానే సాగునీరు అందించాల్సి ఉంది. అయితే విడతల వారీగా వదులుతున్న సాగునీరు చివరి ఆయకట్టుకు సరిగ్గా రాకపోవడంతో పంటలు ఎండు ముఖం పడుతున్నాయని రైతులు కంటతడి పెడుతున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు ఈ ప్రధాన కాలువపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తే తమ పంటలు చేతికి వచ్చే అవకాశం ఉందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

నీటిపారుదల శాఖ అధికారులు డి/50/2 కాలువ ద్వారా అందిస్తున్న సాగునీరు చివరి ఆయకట్టు అయినా సాటాపూర్, బోర్గాం, నీలాక్యాంప్, నీలా గ్రామాలకు సాగునీరు అందక రైతుల పండించిన పంట ఎండు ముఖం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి రూ.25వేల నుంచి 30 వేల వరకు పెట్టుబడులు పెట్టి పండించిన పంట ఎండు ముఖం పడుతుందన్నారు.



ఎండుతున్న వరి పంట

నిఘా ఏర్పాటు చేస్తే నీరు



30 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని, దాంట్లో 5 ఎకరాలలో మొక్కజొన్న పంట వేశా. మిగతా భూమిలో వరి పంటను వేశాను. ప్రధానంగా అలీసాగర్ ఎత్తిపోతల పథకం కాలువ ద్వారా తనకు సాగునీరు వస్తుందని, అధికారులు కాలువతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తే కింది ఆయకట్టు వరకు సాగునీరు అందే అవకాశం ఉంది.

- పటాన్, సాటాపూర్, రైతు.

చివరి ఆయకట్టువరకూ అందిస్తాం

అలీసాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా విడతల వారీగా సాగునీటిని అందిస్తున్నాం. మొదట రెండు రోజులు చివరి ఆయకట్టు వరకు నీరు రావడానికి కొంత ఇబ్బంది ఏర్పడుతున్నా మాట వాస్తవమే. తమ సిబ్బందిని ఏర్పాటు చేసి చివరి ఆయకట్టు వరకు సెంటు భూమి కూడా ఎండిపోకుండా నీటిని అందించడానికి కృషి చేస్తాం. రైతులు తమ సిబ్బందికి సహకరించాలి.

- భూజేందర్ నీటిపారుదల శాఖ ఏఈ



తెలంగాణ ప్రదేశ్ ఇంచార్జిగా కెప్టెన్ కరుణాకర్‌రెడ్డి నియామకం



నవతెలంగాణ-ఎడపల్లి

ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో 2017లో ఏర్పాటు అయిన ఆల్ ఇండియా అన్ ఆర్గనైజ్డ్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ కాంగ్రెస్ విభాగంలో కార్మికులకు, పేద ప్రజలకు సేవ కార్యక్రమలు చేస్తూ, కేకేసీ విభాగాన్ని ప్రోత్సహిస్తున్నందుకు వారిని గుర్తించి మన తెలంగాణ నుంచి నేషనల్ కోఆర్డినేటర్‌గా విభాగానికి తెలంగాణ ప్రదేశ్ ఇంచార్జిగా కెప్టెన్ కరుణాకర్‌రెడ్డిని నియమించారు. ఈ నియమకానికి సహకరించిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసి వేణుగోపాల్, కేకేసీ విభాగం నేషనల్ చైర్మన్ ఉదిత్ రాజ్ (మాజీ ఎంపీ), తెలంగాణ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి (ఎంపీ), సీఎల్పీ నాయకులు బట్టి విక్రమార్క, ప్రచార కమిటీ చైర్మన్ మాధు యాష్కీగౌడ్ (మాజీ ఎంపీ), వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌గౌడ్, తెలంగాణా పీసీసీ కోశాధికారి పి.సుదర్శన్‌రెడ్డి, కేకేసీ తెలంగాణ అధ్యక్షులు డి.లక్ష్మణ్ యాదవ్, కేకేసీ ఐటీ సెల్ చైర్మన్ దుగ్యాల వేణు అగ్ర నాయకులందరికీ ఏఐయూడబ్ల్యూసీ, కేకేసీ బోధన్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నాగునూరి రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కెప్టెన్ కరుణాకర్‌రెడ్డి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- ప్రిన్సిపాల్ నళిని

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి 5వ తరగతి సీట్ల భర్తీకి ప్రవేశ ప్రకటన వెలువడిందని ప్రిన్సిపాల్ నళిని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇందుకు అర్హులని, మార్చి 6వ తేదీలోగా రూ.100 ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే గురుకుల పాఠశాలలో 6,7,8,9వ తరగతులలో ఖాళీ సీట్ల బ్యాక్‌లాగ్ భర్తీకి అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. బ్యాక్‌లాగ్ ఖాళీ సీట్లకు మార్చి 7లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఐదవ తరగతి అభ్యర్థులకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్‌లో జరుగుతుందని తెలిపారు. 6, 7 ,8, 9వ తరగతి తరగతులకు బ్యాక్‌లాగ్ సీట్లలో అభ్యర్థులకు ఏప్రిల్ 16న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని పేర్కొన్నారు. వివరాలకు ఉఉఉ.ంఉతీవఱం.ఉఎ.ఱఅ అబ సందర్శించాలని సూచించారు.

ఆటోను ఢీకొట్టిన లారీ

- పలువురుకి గాయాలు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



చికిత్స పొందతున్న గాయాలైన వ్యక్తి

ఆటోను లారీ ఢీకొన్న ఘటన ఎల్లారెడ్డి పెద్ద చెరువు కట్ట వద్ద ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగిరెడ్డిపేట్ మండలంలోని జప్తి జానకంపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ నాయకోటి సాయిలు అదే గ్రామానికి చెందిన మంగ మల్లయ్యతో కలిసి ఎల్లారెడ్డికి ఆటోలో వస్తుండగా అచ్చయ్యపల్లి పెద్ద చెరువు కట్ట వద్ద భవానీపేట్‌కు చెందిన భూమయ్య బాలు అనే ఇద్దరు వ్యక్తులు ఎల్లారెడ్డి వైపు వెళ్తున్న ఆటోలో ఎక్కారు. పెద్ద చెరువు కట్ట వద్ద మెదక్ నుంచి ఎల్లారెడ్డి వెళ్తున్న లారీ వెనుక నుంచి ఆటోను ఢీకొనడంతో ఆటోలో ఉన్న డ్రైవర్‌తో సహా నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు 108 వాహనం ద్వారా చికిత్స కోసం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయాలి

- కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్



వాకత ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్, తదితరులు

ఫిబ్రవరి 13 నుంచి 17 వరకు అన్ని బ్యాంకులలో ఆర్థిక అక్షరాస్యతపై పోస్టర్ల ప్రదర్శన, అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం కామారెడ్డి పట్టణంలో బస్టాండ్ సమీపంలోని చర్చి వద్ద ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా వాకత ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలందరూ బ్యాంకు సేవలను అధికారికంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఎలాంటి మోసపూరిత, సైబర్ క్రైమ్ వంటి మోసాలకు లోను కాకుండా బ్యాంక్ సేవలు నిర్వహించుకునే పద్ధతులను బ్యాంక్ అధికారులు ఆర్థిక అక్షరాస్యత ద్వారా అవగాహన కల్పిస్తారని చెప్పారు. పోలీస్ కళాజాత ప్రదర్శన ద్వారా గ్రామాల్లో సైబర్ క్రైమ్ జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తారని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ స్టేడియం ఆవరణలో ఈ సందర్భంగా పోలీస్ కళాజాత కళాకారులు సైబర్ మోసం జరిగే తీరును నాటిక ద్వారా వివరించారు. ఈ వాకత ర్యాలీ చర్చి నుంచి ఇందిరా గాంధీ స్టేడియం వరకు కొనసాగింది. ర్యాలీలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరెడ్డి, కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇందుప్రియ, ఎల్డీఎం చిందం రమేష్, మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ ఇంతియాజ్ అలీ, ఆర్కేవ కళాశాల విద్యార్థులు, సిబ్బంది, లింగంపేట్ బీసీ మహిళా గురుకుల పాఠశాల విద్యార్థినీలు, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసులు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

నవతెలంగాణ-బోధన్



మాట్లాడుతున్న రమేష్‌బాబు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికొదిలేసి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రజలపైన ఆర్థిక భారాలు వేస్తూ పెట్టుబడుదారులకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులకు గురిచేసేలా బడ్జెట్ నిధులను తగ్గిస్తూ నిర్ణయాలు తీసుకోవడం, ప్రజలకు మేలుచేసే విధంగా కాకుండా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగేట్టుగా, ఉపాధిహామీకి తగ్గించి, పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో ప్రజలు పస్తులుండేలా చేశారని అన్నారు. నిజాంషుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని బూటకపు హామీలిచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను, రైతులను మోసం చేశాయన్నారు. బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా హాస్పిటల్‌గా మారినా.. హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యం మూలంగా వైద్య సేవలు సక్రమంగా అందడం లేదన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు సబ్బాని లత, సీపీఐ(ఎం) బోధన్ ఏరియా కార్యదర్శి యేషాల గంగాధర్, సీపీఐ(ఎం) సీనియర్ జిల్లా నాయకులు ఎం.గంగాధరప్ప, బోధన్ కార్యదర్శివర్గ నాయకులు నాయక్‌వాడీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సాలూర మండల ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-బోధన్

బోధన్ నియోజకవర్గంలో నూతనంగా సాలూర మండల ఏర్పాటుకు కృషి చేసిన బోధన్ ఎమ్మెల్యే ఎండీ షకీల్ ఆమేర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బోధన్ మండల ఎంపీపీ బుద్దె సావిత్రి ఆదివారం కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన నిజామాబాద్ జిల్లా ఎన్డీసీసీబీ డైరెక్టర్ గిర్ధవర్ గంగారెడ్డి, బోధన్ టీఆర్ఎస్ మండలాధ్యక్షులు గోగినేని నరేంద్ర బాబు (నర్సయ్య), 12 గ్రామాల సర్పంచులకు, ఎంపీటీసీలకు, ఇతర ప్రజాప్రతినిధులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. గత ఎన్నికల్లో బోధన్ ఎమ్మెల్యే ఎండీ షకీల్ ఆమేర్, ఎమ్మెల్సీ కవిత, సాలూర గ్రామ పర్యటనలో భాగం గా సాలూర మండలం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరడంతో వారి కోరిక మేరకు నూతన మండల ఏర్పాటుకు కృషిచేసి ప్రజల అభిష్టాన్ని నెరవేర్చారని వారు అన్నారు. మండల ఏర్పాటుకు సహకరించిన గత జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర రావు, బోధన్ ఆర్డీవో రాజేశ్వర్ ప్రత్యేకంగా కృషి చేశారని వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

ప్రతిభను వెలికి తీసేందుకు ప్రతిభా పరీక్ష

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి ప్రతిభా పరీక్ష



ప్రశ్నపత్రాలను విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, తదితరులు

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్

ప్రతిభను వెలికి తీసేందుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి ప్రతిభా పరీక్షను నిర్వహిస్తున్నట్టు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ సాందీపని జూనియర్ కళాశాల, శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించినట్టు వివరించారు. ఈ సందర్భంగా ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. ఇలాంటి ప్రతిభా పరీక్షలతో విద్యార్థులకు అవగాహన పెరుగుతుందని, వాళ్ల ప్రతిభను వెలికి తీసేందుకు కూడా ఉపయోగపడుతుందని వివరించారు. సుమారు వెయ్యి మంది విద్యార్థులు ఈ ప్రతిభాపరీక్షలో పాల్గొన్నారు. ఈ పరీక్షలో విజేతలుగా నిలిచిన వారికి త్వరలో బహుమతులు అందజేయబడతాయని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, సాందీపని కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు, శ్రీ ఆర్యభట్ట కళాశాల కరస్పాండెంట్ గురువేందర్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అరుణ్, అజయ్, నాయకులు అల్తాఫ్, ప్రహ్లాద్, అవినాష్, వర్ధిని, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలపై యువకులు ఆసక్తి చూపండి

- కబడ్డీ ఆటకు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు
- జడ్పీటీసీ సభ్యురాలు ఏలేటి శ్రీలత సంతోష్‌రెడ్డి



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

నవతెలంగాణ-లింగంపేట్

గ్రామీణ ప్రాంతంలో నిర్వహించే క్రీడలపై యువతీ యువకులు ఆసక్తి చూపాలని కబడ్డీ ఆటకు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు ఉందని లింగంపేట్ జెడ్పీటీసీ సభ్యురాలు ఏలేటి శ్రీలత సంతోష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మాలోత్ తండాలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను సర్పంచ్ సునీత ప్రకాష్ నాయక్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన మైదానంలో కబడ్డీ పోటీలు నిర్వహించినట్టు తెలిపారు. అదేవిధంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 254వ జయంతి సందర్భంగా కబడ్డీ పోటీలను నిర్వహించినట్టు వివరించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అట్టెం శీను, మాలోత్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ సునీత ప్రకాష్ నాయక్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బండి రాజయ్య, సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు, పరశురాం, పర్వయ్య, డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, సిద్ధి రాములు, ఉప సర్పంచ్ కౌడ రవి, వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామ శివారులోని వడ్డెర కాలనీలో ఆదివారం 16 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై నర్సింలు తెలిపారు. సిరికొండ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసి అక్రమంగా ధనార్జన చేస్తున్నారనే పక్కా సమాచారం మేరకు దాడిచేసి బియ్యం నిల్వ చేసే అద్దె గదిని తనిఖీ చేసి ఈ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. నేరస్తులు ఎవరైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

ఆర్టీసీ చైర్మన్‌ను కలిసిన మైనారిటీ మండల నాయకులు



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్‌ను జక్రాన్‌పల్లి గ్రామ మైనార్టీ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అర్గుల్ గ్రామ సర్పంచ్ పద్మా గారి తమ్ముడు వివాహానికి జాతీయ రహదారి నుంచి వెళ్తున్న రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కుంచాల విమల రాజు, మండల కోఆప్షన్ మెంబర్ బుల్లెట్ అక్బర్ ఖాన్, గ్రామ మైనార్టీ నాయకులు, జక్రాన్‌పల్లి మాజీ ఎంపిటిసి నర్సారెడ్డి, తదితరులు ఉన్నారు

అధ్వానంగా

ఉప్లూర్, తిమ్మాపూర్ బీటీ రోడ్డు

- భారీ వర్షాలతో కోతకు గురైన బీటీ రోడ్డు
- కల్వర్టు మధ్యలో గుంతలు
- భయం భయంగా రాత్రివేళ ప్రయాణం
- నాణ్యతాలోపం కారణమంటున్న ప్రజలు
- నాలుగేళ్లకే ఆనవాళ్లు కోల్పోయిన రోడ్డు
- పట్టించుకోని అధికారులు

మండలంలోని ఉప్లూర్, మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామాల మధ్య బీటీ రోడ్డు అధ్వానంగా మారింది. భారీ వర్షాలకు పలుచోట్ల బీటీ రోడ్డు కోతకు గురయ్యింది. ఉప్లూర్ శివారులోని చేపల చెరువు సమీపంలో కల్వర్టు కోతకు గురై బీటీ రోడ్డుకు గుంతలు పడ్డాయి. కల్వర్టుకు కుడి, ఎడమ రెండు వైపులా భారీ రంధ్రాలు ఏర్పడ్డాయి. కల్వర్టుపైన రోడ్డు కుంగిపోయి పైపులు కనబడుతున్నాయి. కల్వర్టు నిర్మించి పైపులు వేసే సమయంలో పైపుల మధ్య కాంక్రీట్ వేయకుండానే మట్టి నింపడం మూలంగా కల్వర్టు కోతకు గురైంది. తెలియని ద్విచక్ర వాహనదారులు ఈ రోడ్డు గుండా రాత్రి వేళ ప్రయాణం చేస్తే ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సిందే.

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కోట్లు వెచ్చించి తిమ్మాపూర్ నుండి ఉప్లూర్ మీదుగా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా వరకు ఏడు కిలోమీటర్ల బీటీ రోడ్డును వేశారు. గ్రామాల మధ్య బీటీ రోడ్డు వేసి నాలుగు సంవత్సరాలు గడవకుండానే బీటి రోడ్డు తన ఆనవాళ్ళను కోల్పోయింది. నాసిరకంతో వేసిన బీటీ రోడ్డు పలుచోట్ల కంకర తేలింది. కంకర తేలిన రోడ్డులో ప్రయాణం చేస్తూ పలుసార్లు ద్విచక్ర వాహనదారులు కిందపడి గాయపడ్డ సందర్భాలు ఉన్నాయి. ఉప్లూర్, డబ్బా గ్రామాల మధ్య కల్వర్టు రెండుసార్లు పూర్తిగా కొట్టుకుపోయింది. వర్షాకాలం మొదట్లో ఓసారి భారీ వర్షాలకు కల్వర్టు పూర్తిగా బీటీ రోడ్డు తో సహా కొట్టుకుపోయింది. అధికారుల సూచనలను ఆదేశాల మేరకు తాత్కాలికంగా పైపులు వేసి రోడ్డు పునరుద్ధరించారు. అనంతరం మళ్లీ కురిసిన భారీ వర్షాలకు మరోసారి ఈ రోడ్డు పూర్తిగా కోతకు గురై కొట్టుకుపోయింది. మొదటిసారి దెబ్బతిన్న రోడ్డును పునరుద్ధరించిన కాంట్రాక్టర్ కు ఇప్పటివరకు బిల్లులు కూడా చెల్లించిన పాపాన పోలేదు. ఈ బిల్లు ఇచ్చేందుకు డివిజనల్ స్థాయి అధికారి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలుస్తోంది. రెండోసారి దెబ్బతిన్న రోడ్డుని కూడా మరమ్మతులు చేయాలంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలుస్తోంది.

వర్షాకాలం పూర్తయి, చలికాలం ముగుస్తున్న భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్లను మాత్రం అధికారులు బాగు చేయడం లేదు. కోట్లాది రూపాయలతో బీటీ రోడ్డు వేసిన కాంట్రాక్టర్ పనులను నాణ్యతతో చేయకపోవడమే ప్రస్తుత పరిస్థితికి కారణమని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉప్లూర్ నుండి తిమ్మాపూర్, ఉప్లూర్ నుండి డబ్బా రోడ్లు నిత్యం ద్విచక్ర వాహనాలు, రైతులు పంట పొలాలకు వెళ్లే రాకపోకలతో రద్దీగా ప్రయాణాలు సాగుతూ ఉంటాయి. ఈ రోడ్ల గుండా ప్రయాణం చేసి ప్రమాదాలకు గురైతే తప్ప అధికారులు స్పందించరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు మేల్కొని మూడు గ్రామాల మధ్య బీటీ రోడ్డును నాణ్యతతో పునరుద్ధరించి, ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం సాగేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



కల్వర్టు వద్ద ఏర్పడిన గుంత



కోతకు గురైన రోడ్డు

శివరాత్రి సందర్భంగా నాళేశ్వర్‌లో క్రీడా పోటీలు



పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు, హాజరైన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ- నవీపేట్

మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని నాళేశ్వర్ గ్రామంలో యువకులకు వాలీబాల్, క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. 15 రోజులుగా కొనసాగుతున్న క్రీడలలో ఆదివారం క్రికెట్ ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. క్రికెట్‌లో గెలిచిన టీంకు మొదటి బహుమతి 7777 సర్పంచ్ ద్యాగ సరీన్, రెండవ బహుమతి 6666 రూపాయలను సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాన్లు, వాలీబాల్ మొదటి బహుమతి 5555 రూపాయలను ఆర్మూర్ శ్రీనివాస్, రెండవ బహుమతి 3333 రూపాయలను మగ్గరి హన్మాన్లు అందిస్తారని అన్నారు. మహాశివరాత్రి రోజున ఏర్పాటు చేసే వేదికపై నగదు బహుమతి అందించనున్నట్టు తెలిపారు. క్రీడల వల్ల క్రీడా స్ఫూర్తితో పాటు గ్రామంలో ఐక్యతను నింపే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సరీన్, సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాన్లు, ఉప సర్పంచ్ బాగాజీ లక్ష్మణ్, నాయకులు ఆర్మూర్ శ్రీనివాస్, ప్రసాద్, సతీష్, ప్రవీణ్, రమేష్, ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షునిగా యామాద్రి భాస్కర్



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణానికి చెందిన యామాద్రి భాస్కర్ బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షునిగా నియమితులయినట్టు ఆదివారం తెలిపారు. గతంలో టీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డికి అనుచరుడిగా ఉంటూ పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పదవిని ఆయన భార్య కవితకు రావడంలో విశేష కృషి చేశారు. గత సంవత్సరం బీజేపీ పార్టీలో చేరిన యామాద్రి భాస్కర్ జిల్లాలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు.

15 షెటర్ల నిర్మాణం పూర్తి



పూర్తయిన షెటర్లు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ స్వశక్తి కిరణ్ అవార్డు 2020లో జిల్లా ప్రజా పరిషత్ ఎంపిక కావడంతో 50 లక్షల రూపాయల చెక్కును అందించారు. తద్వారా వచ్చిన డబ్బులతో పాటు మరికొంత జిల్లా పరిషత్ నిధులతో నిజామాబాద్ జిల్లా ప్రజా పరిషత్‌లో 15 షెటర్లను నిర్మించారు. వీటికి టెండర్ పిలిచి వ్యాపారం చేసుకునే వారికి కిరాయిలకు ఇవ్వడం జరుగుతుందని, దానితో వచ్చే ఆదాయంతో జిల్లా పరిషత్ కార్యాలయంలో ఖర్చుల నిమిత్తం సమకూర్చుకోవడం కోసం గదులను నిర్మించడం జరిగింది. రోడ్డుకు ఆనుకొని షెటర్లను నిర్మించారు.

ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెద్ద బజార్ ఒకటవ తర్ఫ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రుద్ర వేణు అశోక్, ఉపాధ్యక్షులుగా నంబడి ప్రతాప్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ అభివృద్ధిలో నిర్విరామ కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మందుల బాలకిషన్, బొండ్ల ఆనంద్, మోహన్, జక్కం పోశెట్టి, సంతోష్, మహేందర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

శివాజీనగర్‌లో వైదిక యజ్ఞం

నవతెలంగాణ-నవీపేట్

మండల కేంద్రంలోని శివాజీ నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో ఆదివారం వైదిక యజ్ఞం నిర్వహించారు. ఆర్య సమాజ వ్యవస్థాపకుడు మహర్షి దయానంద సరస్వతి జన్మదినాన్ని పురస్కరించుకొని వైదిక యజ్ఞం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యజ్ఞం వలన మానవునితోపాటు పశుపక్షాదులకు ఎన్నో ఉపయోగాలు కలుగుతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గంజి సాయన్న, నాంపల్లి వసంత్, నరేందర్, తదితరులు ఉన్నారు.

తైక్వాండోలో బ్రౌన్స్ మెడల్ సాధించిన లక్ష్మీనర్సయ్య



బ్రాన్జ్‌మెడల్‌తో బస్వాలక్ష్మీనర్సయ్య

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

పాండిచ్చేరిలోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయస్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్‌లో నిజామాబాద్ నుండి బస్వ లక్ష్మీ నర్సయ్య పాల్గొని బ్రౌన్స్ మెడల్ సాధించారు. జాతీయ స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్‌లో 29 రాష్ట్రాల వారు పాల్గొన్నారు. 65 సంవత్సరాల వయసు కేటగిరిలో తైక్వాండో జాతీయ స్థాయి ఛాంపియన్ షిప్‌లో బ్రౌన్స్ మెడల్ సాధించారు. మొదటి సారిగా తెలంగాణ రాష్ట్రానికి బ్రౌన్స్ మెడల్ రావడం పట్ల బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్విఎస్ సుభాష్, తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ గౌడ్, బస్వా లక్ష్మి నర్సయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంతటి విజయాన్ని సాధించడానికి కోచింగ్ ఇచ్చిన తైక్వాండో కోచ్ మనోజ్‌కు, తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ గౌడ్‌కు కృషి చేసిన కుంటంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు బస్వా లక్ష్మి నర్సయ్య కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ స్థాయిలో పథకం సాధించిన లక్ష్మీ నర్సయ్య కు జిల్లా ఒలంపిక్ సంఘం తరఫున అధ్యక్షులు సంజీవరెడ్డి, కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య ఏ.లింగయ్య, ఉపాధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, భక్తవత్సలం, జగన్, రాజగౌడ్ అభినందనలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు



ఎమ్మెల్సీతో కేక్‌కట్‌చేయించి సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జక్రాన్‌పల్లి మండలంలోని చింతలూరు గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతి రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఆయనతో కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్నారెడ్డి నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్, జక్రాన్ పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సొప్పరి వినోద్, జనరల్ సెక్రెటరీ అభి, ఎస్సీ సెల్ అధ్యక్షులు లక్ష్మణ్, రవి, శ్రీనివాస్ గౌడ్, రవీందర్, గంగాధర్, రమేష్, మధు, రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- 3 విడతలుగా పరీక్షలు
- 15 నుంచి మార్చి 2 వరకు
- తమ కళాశాల లాగిన్ నుండి హాల్ టికెట్లను ఇవ్వాలి : డీఐఈవో

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు కార్యదర్శి ఆదేశాల మేరకు 2022-23 విద్యా సంవత్సరానికి గాను ఈ నెల 15 నుండి మార్చి 2 వరకు మూడు దశల్లో జిల్లాలోని జూనియర్ కళాశాలల్లో ప్రాక్టికల్ పరీక్షలు (ప్రయోగాత్మక పరీక్షలు) నిర్వహించ నున్నట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి రఘురాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15 నుండి 20 వరకు మొదటి విడుత, 21 నుండి 25 వరకు రెండవ విడుత, ఈ నెల 26 నుండి మార్చి 2 వరకు మూడవ విడుత పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. ఎంపిక చేసిన జూనియర్ కళాశాలలో ప్రాక్టికల్స్ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు మోడల్ జూనియర్ కళాశాలలు, సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు, గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాలలు, బీసీ సంక్షేమ జూనియర్ కళాశాలలు, మైనారిటీ జూనియర్ కళాశాలలు, కేజీబీవీ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు ఈ ప్రాక్టికల్ పరీక్షలకు విద్యార్థులందరికీ తమ కళాశాల లాగిన్ నుండి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకొని ఇవ్వాలని ఆదేశించారు. ప్రైవేట్ కళాశాలల యాజమానులు, ప్రిన్సిపాళ్లు విద్యార్థుల నుండి ఫీజుల వసూలు కోసం ఎలాంటి ఒత్తిళ్లు చేయరాదని ఆదేశించారు. జిల్లాలో మొత్తం జనరల్, ఒకేషనల్ విద్యార్థులు 19,744 మంది ప్రాక్టికల్ పరీక్షలకు హాజరవుతున్నారని డీఐఈవో తెలిపారు. జిల్లాలో మొత్తం జనరల్ ప్రాక్టికల్ పరీక్షలకు 70 పరీక్ష కేంద్రాలను, ఒకేషనల్ పరీక్షలకు ఏడు పరీక్ష కేంద్రాలను కేటాయించినట్లు వివరించారు. అలాగే పరీక్షల నిర్వహణలో గాని, హాల్ టికెట్లు సమస్య కానీ మరే ఇతర సమస్య అయిన జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయానికి సమాచారం అందజేసినట్లైయితే సమస్య పరిష్కారానికికృషి చేస్తామని డీఐఇఓ తెలిపారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్‌లు సమస్యలను గుర్తించి తమకు తెలియజేయాలని పేర్కొన్నారు. పాక్టికల్స్ పరీక్షలు ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్స్ లలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయా కళాశాలలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్యను బట్టి పరీక్ష తేదీలను నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి హాల్ టికెట్ లో సెంటర్ పేరు, పరీక్ష తేదీ, సబ్జెక్టు సరిచూసుకోవాలని పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలని, పరీక్ష కేంద్రాలకు ఎంపిక చేసిన కళాశాలల ప్రిన్సిపాల్‌లను డిఐఇఓ ఆదేశించారు.

తొగర్ల సురేష్‌కు తెలుగు వెలుగు సాహితీ పురస్కారం



పురస్కారం అందుకుంటున్న తొగర్ల సురేష్

నవతెలంగాణ-ముప్కాల్

నిజామాబాద్ జిల్లా ముప్కాల్ పోలీసు స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న తొగర్ల సురేష్ తెలుగు వెలుగు సాహితీ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహితీ సాంస్కృతిక సమైక్య ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కవులు, రచయితలు పాల్గొని తొగర్ల సురేష్‌కు ఈ పురస్కారాన్ని అందజేశారు. అనంతరం వెలుగు సాహితీ సాంస్కృతిక సమైక్య సంస్థ అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ తొగర్ల సురేష్ కవి, రచయితగా ఇప్పటివరకు వరకు సాహిత్యంలో దాదాపు 25 పుస్తకాలు రచించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ సందర్భంలో వారిని సన్మానించుకోవడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పుస్తకాలు రచించి సాహిత్యంలో ఎవరెస్టు శిఖరంలా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహితీ సాంస్కృతిక సమైక్య సంస్థ అధ్యక్షులు చంద్రశేఖర్, కవులు, రచయితలు, ప్రముఖులు, పోలీసులు పాల్గొన్నారు.

వరినాట్లు, పంటలు పండించే విధానం తెలుసుకున్న శ్రీ చైతన్య విద్యార్థులు



పంటపొలాలవద్ద విద్యార్థులకు వరిసాగుపై అవగాహన కల్పించి స్కూల్‌యాజమాన్యం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ శ్రీ చైతన్య వినాయక్ నగర్ బ్రాంచ్ విద్యార్థులు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం పర్యటించి వరినాట్లు వేయడం, పంటలు పండించే విధానం స్వయంగా తెలుసుకున్నారు. సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను రైతులను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎలీషా మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యవసాయం గురించి, పంటలు పండించే విధానం గురించి తెలుసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఏఓ మేదరి శేఖర్, డీన్ సందీప్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ రావు, డైరెక్టర్ శ్రీ విద్య, డిజియం లక్ష్మణ్ రావు, నిజామాబాద్ ఆర్ఐ కే రాజును, విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

నలంద పాఠశాలలో కలాం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్టు



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మామిడిపల్లిలో గల నలంద హైస్కూల్లో ఆదివారం ఈ-అభ్యస్ ఐఐటి అకాడమి హైదరాబాద్ వారి రాష్ట్రస్థాయి (కలాం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్)పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి జగిత్యాల, కోరుట్ల, బోధన్ కామారెడ్డి, నిజామాబాద్‌తోపాటు మిగితా జిల్లాల విద్యార్థులు పరీక్ష రాశారు. సుమారుగా 400 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ఐటి, ఒలంపియాడ్ అంటే మ్యాస్, సైన్స్, ఇంగ్లీష్, మెంటల్ ఎబిలిటీ పైన పిల్లలు శ్రద్ధ వహించడానికి ఈ పరీక్షలు దోహదపడతాయన్నారు. ఈపరీక్షల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఈ- అభ్యస అకాడమీ వారు హైదరాబాద్‌లో రవీంద్ర భారతిలో మెమోంటోస్, సర్టిఫికెట్స్‌తో సత్కరిస్తామని ఈ- అభ్యస అకాడమీ తెలంగాణ జోన్ ఇంచార్జ్ మణికంఠ తెలిపారు. నలంద యాజమాన్యం లక్కారం రాజేంద్ర ప్రసాద్, సాగర్ మాట్లాడుతూ.. ఈ పరీక్షలు నిర్వహించడం ఇది రెండవ సంవత్సరం అని, ఈ పరీక్షల వల్ల విద్యార్థులు కాంపిటీటివ్ పరీక్షలకు అలవాటు పడతారని, ఈ ఐఐటి, ఒలంపియాడ్ వలన విద్యార్థుల్లో మ్యాక్స్, సైన్స్, ఇంగ్లీష్‌పైన మక్కువ పెరుగుతుందని అన్నారు. దీనివల్ల కాంపిటీటివ్ పరీక్షలకు ఇప్పటినుంచి పిల్లలు సన్నద్ధమవుతారని. ఈ పరీక్షను నలంద స్కూల్లో నిర్వహించినందుకు ఈ-అభ్యాస అకాడమీ వారికీ నలంద యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు.

ఎల్లారెడ్డిలో వైన్స్ వద్ద గొడవ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని భద్రకాళి వైన్స్ వద్ద మద్యం ప్రియులు ఆదివారం గొడవపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అడవి లింగాల గ్రామానికి చెందిన వ్యక్తి మద్యం తీసుకుంటుండగా.. వాటర్ ప్యాకెట్ కోసం పర్మిట్‌రూమ్ వద్దకు వెళ్లిన వ్యక్తిపై వైన్స్ దగ్గర ఉన్న దుకాణ దారులు అతనిపై దాడి చేసి తీవ్రంగా కొట్టినట్టు స్థానికులు తెలిపారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని ఇరువురిని స్టేషన్‌కు తరలించారు.


పలువురిని సముదాయిస్తున్న పోలీసులు

మూడో పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ

- రికార్డులు పరిశీలన

నవతెలంగాణ- కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని నాందేవ్ వాడలో గల మూడో టౌన్ పోలీస్ స్టేషన్ ను నిజామాబాద్ ఏసీపీ కిరణ్ కుమార్ ఆదివారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో పలు రికార్డులు, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీసుల పనితీరు, కేసుల వివరాలను ఎస్ ఐ శ్రవణ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న ఏసీపీ

సమీకృత మార్కెట్ల నిర్మాణం అద్భుతం

- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రజలందరి సౌలభ్యం కోసం సమీకృత మార్కెట్ల నిర్మాణం చేపట్టడం అద్భుత నిర్ణయమని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆదివారం సమీకృత మార్కెట్ల నిర్మాణంపై ప్రశ్న వేసిన జీవన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వస్తువులు ఒకే చోట లభ్యం కావడం ప్రజలకు ప్రభుత్వం కలిపిస్తున్న గొప్ప సౌకర్యంగా అభివర్ణించారు. తన చిన్న తనంలో ఇలాంటి మార్కెట్లు విదేశాలలో చూశానన్నారు. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలానే లక్ష్యంతో ప్రభుత్వం సమీకృత మార్కెట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. పూలు, పండ్లు, కూరగాయలు, మాంసం ఒకేచోట అందుబాటులో ఉంచే లక్ష్యంతో ఈ మార్కెట్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సరిపడా మార్కెట్లు లేవని, దీంతో ప్రధానరోడ్లపైనే కూరగాయలు విక్రయిస్తున్నారని, మాంసాన్ని సైతం అపరిశుభ్రమైన వాతావరణంలో అమ్ముతుండడంతో పలు అనర్థాలు తలెత్తుతున్నాయని తెలిపారు. రోడ్లపైనే విక్రయాలు సాగిస్తుండడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం సమీకృత మార్కెట్ల నిర్మాణానికి రూపకల్పన చేసిందని,

సకల సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు

ఒకే ప్రాంతంలో అన్ని రకాల మార్కెట్లను అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా ఈ సమీకృత మార్కెట్లను సిద్ధం చేస్తుందని తెలిపారు. వీటిల్లో వెజ్, నాన్‌వెజ్ తో పాటు పండ్లు, మెడికల్ షాపులు, ఇతర దుకాణాలను కూడా ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారని,

అలాగే, ఈ మార్కెట్లకు వచ్చే వ్యాపారులు, కొనుగోలుదారులకు సరైన పార్కింగ్ సౌకర్యాలతో పాటు మూత్రశాలలు, ఇతర సదుపాయాలు కల్పించే దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారని అన్నారు. ముఖ్యంగా నాన్ వెజ్ మార్కెట్‌లో అపరిశుభ్ర వాతావరణం లేకుండా నీటి సదుపాయం కల్పించడంతో పాటు నాణ్యమైన మాంసం అందించేందుకు చర్యలు చేపట్టే దిశగా రంగం సిద్ధం చేశారని, అలాగే ఈ మార్కెట్‌లో చెత్తను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. తాము ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో నిర్మించిన సమీకృత మార్కెట్ ను చూసి వచ్చామని అన్నారు. ఇలాంటి సమీకృత మార్కెట్ కనీసం ప్రతీ నియోజకవర్గానికొకటి చొప్పున నిర్మించాలని, రైతుప్రాంతమైన ఆర్మూర్‌కూ సమీకృత మార్కెట్ కావాలని జీవన్ రెడ్డి కోరారు. అయితే రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎన్ని సమీకృత వ్యవసాయ మార్కెట్లు నిర్మించారు?.

కొత్తగా మార్కెట్లు నిర్మించే ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయి.. అని జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో సమీకృత వ్యవసాయ మార్కెట్ల నిర్మాణానికి రూపకల్పన చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

ప్రతీ 2 లక్షల మందికో సమీకృత మార్కెట్ ప్రభుత్వ లక్ష్యం

అన్ని సమీకత మార్కెట్లలో చిన్నపిల్లల ఆటవిడుపు కేంద్రాలు



జీవన్ రెడ్డి ప్రశ్నకు స్వయంగా సీఎం కేసీఆర్ సమాధానం

జీవన్ రెడ్డి అడిగిన ప్రశ్నకు స్పందించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతీ 2 లక్షల మందికో సమీకృత మార్కెట్ నిర్మించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని జవాబిచ్చారు.

అన్ని సమీకృత మార్కెట్లలో చిన్నపిల్లల కోసం ఆటవిడుపు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. షాపింగ్‌కు వచ్చే వారు తమ పిల్లల్ని ఈ ఆటవిడుపు కేంద్రాల్లో వదిలేసి వెళ్లి షాపింగ్ పూర్తయిన తరువాత సేఫ్‌గా తమ పిల్లలను తీసుకువెళ్లే విధంగా ఈ సమీకృత మార్కెట్లలో సౌకర్యాలు కల్పిస్తున్నామని కేసీఆర్ వెల్లడించారు.

కోస్లీలో కంటి వైద్య శిబిరం


కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని కోస్లి గ్రామంలో శ్రీ ఓం ఆదిశక్తి కేంద్ర స్వామిగల్ ట్రస్ట్ సహకారంతో లయన్స్ క్లబ్ బోధన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి వైద్యులు డాక్టర్ నరేందర్ కంటి చూపు పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో మొత్తం 56 మందికి పరీక్షలు నిర్వహించగా 17 మందికి ఆపరేషన్ నిర్వహించేందుకు బోధన్ లయన్స్ క్లబ్ కు బస్సులో తీసుకెళ్లారు. అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నీలేష్ కుమార్, వైస్ ఎంపీపీ ఇందూరు హరీష్, ట్రస్ట్ సభ్యులు శ్యాంసుందర్, యంచ వార్డు సభ్యులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బారికేడ్లను తొలగించండి


అడ్డుగా ఉన్న బారికేడ్లు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నగరంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి కంఠేశ్వర్ దగ్గరలో బ్రిడ్జి నిర్మించి వాహనదారులకు ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు. బ్రిడ్జిని సైతం ప్రారంభించారు. అందులో భాగంగానే ప్రయాణికులు, వాహనదారులకు అనువుగా వాహనాలు సులభంగా వెళ్లే విధంగా మధ్యమధ్యలో స్థలాన్ని వదిలేసి డివైడర్‌లను నిర్మించారు, కానీ ఇక్కడ ప్రయాణికులు వెళ్లకుండా బారికేడ్లతో రోడ్లు మూసివేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈబారికేడ్లను తొలగించి వాహనదారులకు ఉపశమనం కలిగించాలని వాహనదారులు కోరుతున్నారు.

సరైన ఆర్థిక వ్యవహారమే కాపాడుతుంది



మాట్లాడుతున్న అదనపు లీడ్ బ్యాంక్ మేనేజర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

సరైన ఆర్థిక వ్యవహారమే మనను కాపాడుతుందని లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు అన్నారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా 2కే రన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ హాజరై జెండా ఊపి ప్రారంభించారు. నగరంలోని పాత కలెక్టరేట్ భవనం నుండి పూలాంగ్ వరకు అక్కడి నుండి పాత కలెక్టరేట్ వరకు 2కే రన్ నిర్వహించారు. కార్యక్రమం లో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సరైన ఆర్థిక వ్యవహారమే మనను కాపాడుతుందని అన్నారు. ఆర్థిక వ్యవహారం పైన అవగాహన కార్యక్రమం కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ ఆర్థిక అక్షరాస్య వారోత్సవంలో అన్ని బ్యాంకుల ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేశారన్నారు. కార్యక్రమంలో ఎస్బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రాఫుల్ కుమార్, నాబార్డ్ డిడిఎం కె.నగేష్, ఎన్డీసీసీబీ బ్యాంక్ సీఈవో గజానంద్ తదితరులు పాల్గొన్నారు.



2కె రన్‌లో పాల్గొన్న ఉద్యోగులు

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/గాంధారి

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలని మోపాల్ మండల ఉప సర్పంచ్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలు నాయక్ అన్నారు. మోపాల్ మండలంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. భారతదేశంలో 15 కోట్ల జనాభా కలిగి ఉన్న బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల సమాజాభివద్ధికి, చైతన్యానికి బంజారా బిడ్డలను భక్తి మార్గంలో నడిపించేలా చెడు అలవాటులకు దూరంగా ఉండేలా కృషి చేశారన్నారు. అలాంటి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని కేంద్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని, తెలంగాణ రాష్ట్రంలో 50 లక్షల జనాభా కలిగి ఉన్న బంజారా గిరిజనులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషకరమని ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలని సెలవు దినం లేకపోవడం వల్ల ఉద్యోగులు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈనెల 15 న అన్ని పాఠశాలలు కాలేజీలకు సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.


నిజామాబాద్‌సిటీ : మాట్లాడుతున్న బాలునాయక్

గాంధారి : మండల కేంద్రంలో 15న సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని గిరిజన యువ నాయకుడు సర్దార్ నాయక్, బామాన్ సురేష్ కోరారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గాంధారి మండలంలో 15వ తేదీన వివిధ తాండల నాయక్, కరోబార్, ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు పెద్ద మొత్తంలో గాంధారి మండలంలోని సేవలాల్ చౌరస్తా నుంచి సేవాలాల్ మహారాజ్ ఊరేగింపు ర్యాలీలో పాల్గొని సేవాలాల్ మహరాజ్, జగదాంబ, బోగ్ బందర్ కార్యక్రమం, అలాగే బంజారాల వివిధ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రమాదకరంగా కల్వర్టు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మండల పరిధిలోని బాన్సువాడ ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై తిమ్మారెడ్డి గ్రామ సమీపంలోని హనుమన్ టెంపుల్ దగ్గర కల్వర్టు ప్రమాదకరంగా మారింది. ఈ రహదారిపై చిన్న వాహనాల నుంచి పెద్ద వాహనాల వరకు నిత్యం వేల సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. గత కొన్ని రోజుల నుంచి ఈ కల్వర్టు ప్రమాదానికి గురి అయింది. అప్పటి నుంచి సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులు తమ కంటి ముందు కనిపించినా చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఈ కల్వర్టును వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరిగిన ఘటనలు కూడా ఉన్నాయి. దీంతో కల్వర్టు కూడా కూలిపోవడంతో అధికారులు ప్రమాదాలు హెచ్చరికలు బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టును నిర్మించాలని స్థానికులు తెలుపుతున్నారు.


ప్రమాదకరంగా మారిన కల్వర్టు

మరోసారి మానవత్వం చూపిన తాడ్వాయి పోలీసులు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ఎర్రపహాడ్ గ్రామ శివారులో ఎర్రపహాడ్ గ్రామం నుంచి లింగంపేట్ వెళ్లే రోడ్డు పక్కన గల మర్రిచెట్టు రోడ్డుపై అడ్డంగా కుప్పకూలడంతో రాకపోలకు తీవ్ర అంతరాయం కలిగిందని సమాచారం రావడంతో వెంటనే అక్కడికి తాడ్వాయి పోలీసులు రవి, సుదర్శన్, గంగారం వెళ్లారు. రోడ్డుపైన పడిన చెట్టును పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. దీంతో వాహనదారులు తాడ్వాయి పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.


అడ్డుగా ఉన్న చెట్టును తొలగిస్తున్న పోలీసులు

ఎలక్ట్రీషియన్ నూతన కమిటీ ఎన్నిక


ఎన్నికైన నూతన కమిటీ

నవతెలంగాణ-ముప్కాల్

బాల్కొండ మండల ప్రయివేట్ ఎలక్ట్రీషియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలంగాణ ప్రయివేట్ ఎలక్ట్రీషియన్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల కృష్ణ ఆదివారం తెలిపారు. మండల అధ్యక్షులుగా ఎం.డి షకీల్, ఉపాధ్యక్షులుగా బోజేందర్, యస్.డి పర్వేజ్, ప్రధాన కార్యదర్శిగా జాపు సాయినాథ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏం. ఏ.షకీర్, కోశాధికారిగా అంబటి నవీన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రయివేట్ ఎలక్ట్రీషియన్ ఫెడరేషన్ జిల్లా, మండల సభ్యులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- దళిత నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని ఇస్సాపల్లి మాజీ సర్పంచ్ నరేష్‌పై గత జనవరి 31 దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల నాయకులు ఆదివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నరేష్‌ను పరామర్శిం చేందుకు దళిత నాయకులు వచ్చి మాట్లాడారు. మాజీ సర్పంచ్‌పై అమానుషంగా దాడి చేశారని, ఆయన సర్పంచిగా ఉన్నప్పుడు గ్రామానికి సంబంధించిన 12 గుంటల భూమిని వారు కబ్జా చేసే విధంగా ప్రయత్నిస్తే, వారి నుంచి ఆ భూమిని కాపాడి గ్రామానికి అప్పజెప్పేందుకు ప్రయత్నించాడని తెలిపారు. వారు రెండు సెటర్ల భూమిని ఇస్తామని ఆఫర్ ఇచ్చిన కాదని నిబద్ధతతో ఉన్నాడని అన్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత నాయకులు బంగారు సాయిలు, విజయ్ కుమార్, మహానాడు జిల్లా అధ్యక్షులు కేశ్ పల్లి రవి, షేక్ హుస్సేన్ (జమాతే ఇస్లామిక్ హింద్), పాంగ్ర శంకర్, అన్వర్ హలీ, మూగ ప్రభాకర్ తదితరులు డిమాండ్ చేశారు.


నరేష్‌ను పరామర్శిస్తున్న దళిత నాయకులు

కామారెడ్డి జిల్లా మెపా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్

మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం) యూనియన్ కామారెడ్డి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్టు తెలిపారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీని ఎంపిక చేసి కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందేసినట్లు మెపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొత్త గట్టు శ్రీనివాస్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. కామా రెడ్డి అధ్యక్షులుగా బొక్కల వేణు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గా ముదాం చిరం జీవి, ఉపాధ్యక్షులుగా దమ్మని సాయిలు ముదిరాజ్, గౌరవ సలహాదారుడిగా పి.భద్రయ్య ముదిరాజ్‌కు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. జిల్లాలో ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం, రిజర్వేషన్ సాధన కోసం రాజకీయాలకు అతీతంగా పని చేస్తానని అన్నారు. గ్రామాల్లో పర్యటించి విద్య, ఉద్యోగ సాధికారత కోసం పని చేస్తామని తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



15నుంచి స్థాయి సంఘ సమావేశాలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 15 నుండి 17 వరకు స్థాయి సంఘం సమావేశాలు నిర్వహించనున్నట్టు జెడ్పి సీఈవో గోవింద్ ఒక ప్రకటనలో తెలిపారు. 15న ఉదయం గ్రామీణ అభివృద్ధి, మధ్యాహ్నం 2 గంటలకు వ్యవసాయం, 16న ఉదయం 11 గంటలకు విద్య, వైద్యం, మధ్యాహ్నం 2 గంటలకు మహిళా, శిశు సంక్షేమం, 17న సాంఘిక సంక్షేమం ఉదయం 11 గంటలకు, పనులు, ఆర్థిక ప్రణాళిక మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. సభ్యులు, సంబంధిత అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-జుక్కల్

చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంత చేయాలని అంగన్‌వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు సురేష్‌గొండ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023 ఫిబ్రవరి 14వ తేదీన అంగన్‌వాడీ టీచర్ల డిమాండ్ల పరిష్కారం కోరుతూ రాష్ట్ర రాజధాని చలో అంగన్వాడీ హైదరాబాద్‌లో తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న ధర్నా కార్యక్రమంలో కామారెడ్డి జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్లు అధికసంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

క్రీడలతో ఎంతోమంది ఉన్నత స్థానంలో ఉన్నారు..

- డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్‌రావు

నవతెలంగాణ-ఆర్మూర్

క్రీడల ద్వారా ఎంతోమంది క్రీడాకారులు ఉన్నత స్థానంలో ఉన్నారని సికింద్రాబాద్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం శ్రీనివాస్ రావు అన్నారు. పట్టణంలోని మామిడిపల్లి విజయ్ హైస్కూల్లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమానికి నిజామాబాద్ బాల్ బ్యాడ్మింటన్ సంఘం జిల్లా అధ్యక్షులు మానస గణేష్ అధ్యక్షత వహించారు. తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ సంఘం చైర్మన్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. కీడల ద్వారా శారీరకంగా మానసికంగా ఎదుగుదల ఉంటుందని అన్నారు. తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు రామకృష్ణ రావు జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు విజయం సాధించాలని క్రీడాకారులకు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. బాలుర విభాగంలో ప్రథమస్థానంలో నల్గొండ జిల్లా జట్టు, ద్వితీయస్థానంలో కరీంనగర్ జిల్లా జట్టు, తతీయస్థానంలో నిజామాబాద్ జిల్లా జట్టు, రంగారెడ్డి జిల్లా జట్టు నాలుగవ స్థానంలో నిలిచాయి. బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో ఖమ్మం జిల్లా జట్టు, ద్వితీయ మెదక్ జిల్లా జట్టు, తతీయ స్థానం వరంగల్ జిల్లా జట్టు, నిజామాబాద్ జిల్లా జట్టు నాలుగో స్థానంలో నిలిచాయి, కార్యక్రమంలో బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి ఏం.రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. 41వ జాతీయస్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు ఈనెల 16 నుండి20 వరకు మంచిర్యాల్‌లోని శ్రీరాంపూర్‌లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఇందులో మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జాతీయ స్థాయికి ఎంపిక చేస్తారని అన్నారు. ముగింపు కార్యక్రమంలో విజయ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కవిత దివాకర్, నిజామాబాద్ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ముత్యన్న , తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఉపాధ్యక్షులు వీరభద్ర రావు , వీపీ శ్రీనివాస రావు, దుర్గయ్య, బైయన్న, కోశాధికారి రాజేశ్వర్, కృష్ణమూర్తి సభ్యులు రాజేందర్, నాగేష్, మాధురి, రమణ, భాగ్య అనీల్, వ్యాయామ ఉపాధ్యాయులు మంచిర్యాల సురేష్ కుమార్, రాజేందర్, గంగ మోహన్, నరేంద్ర చారి, సంతోష్ టాగూర్, చిన్నయ్య, నాగేశ్, సురేష్, రాజ్ కుమార్, నిఖిత, ధర్మ కార్తీక్, సాయికుమార్ పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న దృశ్యం